ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.08.2024 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మహారాష్ట్రలోని జలగావ్, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లలో పర్యటిస్తారు.
2. ఛత్తీస్ గడ్ లో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు.
3. బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వియెరా మన దేశంలో నాలుగు రోజులు పర్యటించేందుకు ఈ రోజు న్యూ ఢిల్లీకి చేరుకుంటారు.
4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ మనస్సులోని ఆలోచనలను దేశ, విదేశాల్లోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఈరోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

----------------------------------

**PM - MAHARSHTRA & RAJASTHAN**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు మహారాష్ట్రలోని జలగావ్, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లలో పర్యటిస్తారు. ఉదయం జలగావ్ లోని లక్పతి దీదీ సమ్మేళనంలో పాల్గొంటారు. ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో ఇటీవలే లఖ్‌పతిగా మారిన 11 లక్షల మంది కొత్త లఖ్‌పతి దీదీలకు మోదీ సర్టిఫికెట్లు అందజేసి సత్కరిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న లఖపతి దీదీలతో కూడా మోదీ సంభాషిస్తారు. ఈ సందర్భంగా

రెండు వేల ఐదు వందల కోట్ల రూపాయల రివాల్వింగ్ ఫండ్‌ను ప్రధానమంత్రి విడుదల చేస్తారు. దీని ద్వారా సుమారు 48 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రయోజనం చేకూరుతుంది. 5 వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాన్ని కూడా మోదీ పంపిణీ చేస్తారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాలలోని 26 లక్షల మంది సభ్యులకు ప్రయోజనం చేకూరుతుంది. లఖపతి దీదీ యోజన ప్రారంభించినప్పటి నుండి, ఇప్పటివరకు కోటి మంది మహిళలు లఖపతి దీదీలుగా మారారు. కాగా మూడు కోట్ల మంది లఖ్‌పతి దీదీలను తయారు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

సాయంత్రం రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ లో  ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజస్థాన్ హైకోర్టు ప్లాటినం జూబ్లీ వేడుకల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. రాజస్థాన్ హైకోర్టు మ్యూజియాన్ని కూడా మోదీ ప్రారంభిస్తారు.

**NSD**

-------------------------------

**AMITH SHA**

ఛత్తీస్గఢ్ లో నక్సలిసాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. నిన్న ఛత్తీస ఘడ్ లో వామపక్ష తీవ్ర వాదంపై సమన్వయ సమావేశం నిర్వహించారు.  వామపక్ష తీవ్రవాదం ప్రభావిత ప్రాంతాల్లో భద్రత, అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర హోమం మంత్రి సమీక్షించారు. చత్తీస్గఢ్ లోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో భద్రత అభివృద్ధికి సంబంధించిన సమస్యలను మరింత సమీక్షించడానికి షా మరో సమావేశం నిర్వహించనున్నారు. అంతకుముందు అమిత్ షా రాయపూర్ సమీపంలోని

చంపాలన్ మహాప్రభు వల్లభాచార్య ఆశ్రమం చంపేశ్వర్ మహదేవ్ ఆలయాన్ని దర్శించి ప్రార్ధనలు నిర్వహించారు. ప్రజలు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఛతీస్ఘడ్ పర్యటనలో భాగంగా కేంద్ర హోం మంత్రి ఈరోజు రాయపూర్ లో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. చత్తీస్గడ్ రాష్ట్రంలో సహకార రంగ విస్తరణ పై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు.

**NSD**

---------------------------------

**PM-CABINET MEETING**

దేశ ప్రగతిలో ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న కృషిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. యూనిఫైడ్ పెన్షన్ పథకంపై క్యాబినెట్ నిర్ణయం తర్వాత ఈ పథకం ప్రభుత్వ ఉద్యోగులకు గౌరవం, ఆర్థిక భద్రత కల్పిస్తుందని, సురక్షితమైన భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. విజ్ఞాన్ ధారపై క్యాబినెట్ నిర్ణయాన్ని కూడా ప్రధాన మంత్రి ప్రస్తావించారు. ఇది యువతలో ఆవిష్కరణలు, శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహిస్తుందని అన్నారు. బయో -ఇ3 పథకం ఆమోదానికి ఈ చర్య దోహదపడుతుందని చెప్పారు. భవిష్యత్ లో శాస్త్రీయ, పారిశ్రామిక, సామాజిక పురోగతులను కూడా ప్రోత్సహిస్తుందని మోదీ అన్నారు. పర్యావరణ పరిరక్షణకు, ఉపాధి కల్పనకు కూడా బయో -ఇ3 ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

**NSD**

-----------------------------------

**BRAZIL FM-INDIA VISIT**

బ్రెజిల్ విదేశాంగ మంత్రి మౌరో వియెరా మన దేశంలో నాలుగు రోజులు పర్యటించేందుకు ఈ రోజు న్యూ ఢిల్లీకి చేరుకుంటారు. మంగళవారం జరిగే 9వ భారత్-బ్రెజిల్ సంయుక్త సంఘం సమావేశానికి విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, మౌరో వియెరా సహ-అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఈ సంవత్సరం బ్రెజిల్ G20 అధ్యక్ష పదవి నిర్వహిస్తున్నందున - ట్రోయికా మాదిరిగా రెండు దేశాలు గత సంవత్సరం భారత జీ20 అధ్యక్షతన కీలకమైన G20 ఫలితాలను ముందుకు తీసుకెళ్లే విషయంపై ఇరువురు మంత్రులు చర్చిస్తారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. 2006లో ఏర్పాటైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు, విభిన్న రంగాల్లో ద్వైపాక్షిక, ప్రాంతీయ, బహుపాక్షిక రంగాల్లో సహకారానికి కొత్త మార్గాలను అన్వేషించేందుకు మౌరో వియెరా పర్యటన అవకాశం కల్పిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

----------------------

**PM - EX GRATIA**

నేపాల్‌లోని తనహున్ జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మరణించిన ప్రతి కుటుంబానికి ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుండి రెండు లక్షల రూపాయలు, క్షతగాత్రులకు 50 వేల రూపాయల ఎక్స్ గ్రేషియా అందజేస్తారు. ఈ ప్రమాదంలో 27 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారని ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం తెలిపింది.

**NSD**

----------------------

**గోయల్ ఎక్స్ పో**

దేశ నిర్మాణంలో చిన్న మధ్య తరహ పరిశ్రమలు- ఎమ్ఎస్ ఇ లు కీలక పాత్ర పోషిస్తాయని వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. భారీ పరిశ్రమలకు సప్లై చైన్ లు అందించడంతో పాటు లక్షలాది మంది ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని ఆయన తెలిపారు. న్యూ ఢిల్లీలో పదవ భారత అంతర్జాతీయ ఎమ్ ఎస్ ఎమ్ ఇ సదస్సులో గోయల్ ప్రసంగిస్తూ.. ఈ ఎమ్ ఎస్ ఎమ్ ఈ లు భారీ పరిశ్రమలకు సరఫరదారులుగా, వినియోగదారులుగా దోహదపడతాయన్నారు. దేశంలో పర్యాటక, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో, భారత ఎగుమతిలో ఎమ్ఎస్ ఎమ్ ఇ లు ముఖ్య భూమిక పోషిస్తాయని గుర్తు చేశారు.

**NSD**

----------------------------

## PM-MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమ మనస్సులోని ఆలోచనలను దేశ, విదేశాల్లోని ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం ఈరోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి పదవిని అదిష్టించిన తర్వాత వరుసగా మూడోసారి ఈ కార్యక్రమం ద్వారా ప్రసంగిస్తారు.

**NSD**

-----------------------

**UHTC**

ఎయిమ్స్ అర్బన్ హెల్త్ & ట్రైనింగ్ సెంటర్ కోసం శాశ్వత భవన నిర్మాణాన్ని చేపట్టడానికి హైదరాబాద్ లో ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా రెండు ఎకరాల భూమిని ఎయిమ్స్, బీబీనగర్ కు కేటాయించాలని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కోరారు. . తాత్కాలికంగా అందుబాటులో ఉన్న ఏదైనా ప్రభుత్వ భవనాన్ని కేటాయించి అర్బన్ హెల్త్ & ట్రైనింగ్ సెంటర్ సేవలను వెంటనే ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కేంద్రం ద్వారా వైద్య విద్యార్థులకు అవసరమైన బోధన, శిక్షణ కార్యక్రమాలను, నగరంలో నివశిస్తున్న ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు.

**NSD**

------------------------

**వెదర్**

రానున్న రెండు రోజుల్లో చత్తీస్ గడ్, ఒడిస్సా, పశ్చిమ రాజస్థాన్, తూర్పు మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్ గంగా నది పరివాహ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రాగ లా రెండు రోజుల్లో మిజోరం, త్రిపుర, గుజరాత్, గోవా, మధ్య మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, తూర్పు రాజస్థాన్, జమ్మూ, కాశ్మీర్ లడాక్ గిల్గిత్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, హర్యానా, ఢిల్లీ,

పశ్చిమ రాజస్థాన్లో రానున్న రోజుల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

--------------------------------

**SHUKLA** **MP-I** **25.08.2024**

**JCM-PM MEET**

A delegation of staff side of Joint Consultative Machinery for Central Government employees called on Prime Minister Narendra Modi in New Delhi yesterday. Secretary (Staff Side) National Council of Joint Consultative Machinery Shiv Gopal Mishra thanked Prime Minister for interacting with the delegation which represent 32 lakh employees. He lauded the government's decision on Unified Pension Scheme.

**CB/ANUPAM/PALLAVI/**0436

**SHUKLA** **MP-I**

**25.08.2024**

**PM-CABINET MEETING**

Prime Minister Narendra Modi has lauded government employees for their contribution in the nation's progress. After the cabinet's decision on the Unified Pension Scheme, the Prime Minister in a social media post said that this Scheme ensures dignity and financial security for government employees. He added that the scheme aligned with the government's commitment to their well-being and a secure future. Prime Minister also highlighted the cabinet's decision on Vigyan Dhara, stating that it will encourage innovation and scientific research among young minds. On approval of the BioE3 (Biotechnology for Economy, Environment and Employment) Policy, Mr Modi said this decision is a landmark initiative that will foster High-Performance Bio-manufacturing. He added that it will also encourage scientific, industrial, and societal advancements in the times to

come. Mr Modi noted that BioE3 will also be beneficial for environmental preservation and employment creation.

**CB/PALLAVI/SAKLEN/0434**

**SHUKLA MP-I 25.08.2024**

**PM - EX GRATIA**

Prime Minister Narendra Modi has announced an ex-gratia payment for the victims of the bus accident in Tanahun district of Nepal. An ex-gratia of two lakh rupees from the Prime Minister's National Relief Fund will be given to the next of kin of each deceased. The injured will be given 50 thousand rupees. Indian Embassy in Kathmandu said, 27 Indians have lost their lives in the accident.

CB/**DIPENDRA/**0419

**SHUKLA MP-I 25.08.2024**

**PM - MAHARSHTRA & RAJASTHAN**

Prime Minister Narendra Modi will visit Jalgaon in Maharashtra and Jodhpur in Rajasthan today. In the morning, Mr. Modi will visit Jalgaon, to participate in the Lakhpati Didi Sammelan. He will give certificates and felicitate 11 lakh new Lakhpati Didis, who recently became Lakhpati during the third term of the NDA Government. Mr Modi will also interact with Lakhpati Didis from across the country. The Prime Minister will release a revolving fund of two thousand five hundred crore rupees, which will benefit about 48 lakh members of Self-Help Groups. He will also disburse a bank loan of five thousand crore rupees, which will benefit around 26 lakh members of Self-Help Groups. Since the inception of the Lakhpati Didi Yojana, one crore women have already been made Lakhpati Didis. The government has set a target to make three crore Lakhpati Didis.

In the evening, Prime Minister Modi will reach Jodhpur in Rajasthan. He will be the Chief Guest at the concluding ceremony of the Platinum Jubilee celebrations of the Rajasthan High Court. Mr. Modi will also inaugurate the Rajasthan High Court Museum.

**CB/DIPENDRA/**0416

**SHUKLA MP-I 25.08.2024**

**BRAZIL FM-INDIA VISIT**

Foreign Affairs Minister of Brazil, Mauro Vieira, will arrive in New Delhi today on a four-day visit to India. External Affairs Minister S Jaishankar and Mr. Vieira will co-chair the 9th India-Brazil Joint Commission Meeting on Tuesday. The Ministry of External Affairs said that, with Brazil holding the G20 Presidency this year, the ministers will also discuss how the two countries, as Troika, can advance key G20 outcomes from the Indian Presidency last year. The Ministry added that India and Brazil share a multifaceted relationship rooted in shared values. It also said that the forthcoming visit of Foreign Minister Vieira will provide an opportunity to further strengthen the strategic partnership established in 2006 and explore new avenues of cooperation in bilateral, regional, and multilateral arenas across diverse sectors.

**CB/ANUPAM/**0412